వేంకటేశ్వరుని సేవలో ఎమ్మెల్యే వెంకట్రావు



వేంకటేశ్వరుని సన్నిధిలో ఎమ్మెల్యే వెంకట్రావు, బీఆర్ఎస్ నాయకులు

భద్రాచలం, జనవరి 3 : ఏపీలోని పశ్చిమ గోదావరి జిల్లా ద్వారకా తిరుమలలో కొలువైన వేంకటేశ్వర స్వామిని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు బుధవారం దర్శించుకున్నారు. అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చర్ల మండల బీఆర్ఎస్ నాయకులు జోగిరాజు, బుజ్జి భద్రాచలం ఎమ్మెల్యేగా డాక్టర్ వెంకట్రావు విజయం సాధిస్తే ద్వారకా తిరుమలకు తీసుకొస్తామని మొక్కుకున్నారు. కార్యక్రమంలో ఆయన వెంట చర్ల నాయకులు నాగరాజు, రాజబాబు, భద్రాచలం బీఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి రమేష్ గౌడ్, ఎండీ నవాబ్, కరకా నరసింహారావు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు భద్రాద్రి కలెక్టర్ శుభాకాంక్షలు

మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న కలెక్టర్ ప్రియాంక

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 3 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక బుధవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దమ్మపేట మండలం గండుగులపల్లిలో ఆయన స్వగృహానికి వెళ్లిన ఆమె.. మంత్రికి పుష్పగుచ్ఛాన్ని అందించి విషెస్ చెప్పారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రజాపాలన గ్రామసభల ప్రక్రియ గురించి మంత్రి అడిగి తెలుసుకున్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరి నుంచీ దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు. దరఖాస్తు ఫారాలు అందలేదనే మాట రాకూడదని అన్నారు.

మొండివర్రె గ్రామసభను పరిశీలించిన కలెక్టర్

దమ్మపేట రూరల్, జనవరి 3: మండలంలోని మొండివర్రెలో బుధవారం ప్రజాపాలన గ్రామసభను కలెక్టర్ ప్రియాంక ఆల పరిశీలించారు. అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు.

మంత్రి తుమ్మలను కలిసిన అధికారులు

దమ్మపేట రూరల్, జనవరి 3: రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మండలంలోని ఆయన స్వగృహంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలువురు అధికారులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు ఇచ్చారు. వీరిలో ఖమ్మం జిల్లా డ్రిప్ ఇరిగేషన్ అధికారి బి.వి.రమణ, ఆయిల్‌ఫెడ్ డివిజనల్ ఆఫీసర్ భారతి, వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఉద్యానవన అధికారి సందీప్ తదితరులు ఉన్నారు.

సింగరేణి నూతన సీఎండీకి చైర్‌పర్సన్ శుభాకాంక్షలు

రామవరం, జనవరి 3: సింగరేణిలో సమర్థవంతమైన అధికారిగా మన్ననలు అందుకుంటున్న డైరెక్టర్ (పా) బలరామ్‌కు సంస్థలోని అత్యున్నత స్థానమైన చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించడం పట్ల కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు కాపు సీతాలక్ష్మి, కాపు కృష్ణ దంపతులు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లుగా సంస్థలోని వివిధ విభాగాలకు డైరెక్టర్‌గా సమర్థవంతమైన సేవలు అందిస్తున్న బలరామ్‌కు అత్యున్నత బాధ్యతలు చేపట్టే అవకాశం రావడం సంతోషదాయకమని అన్నారు.

ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

పినపాక, జనవరి 3 : టెట్ క్వాలిఫై అయిన ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు వెంటనే కల్పించాలని ఇన్‌సర్వీస్ ఫోరం నాయకుడు సోలం అశోక్ డిమాండ్ చేశారు. బుధవారం ఏడూళ్లబయ్యారం క్రాస్‌రోడ్డులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులు దాదాపు 91వేల మంది రాష్ట్రవ్యాప్తంగా టెట్ రాసి క్వాలిఫై తప్పనిసరి కావడంతో కోర్టు సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు.

సొసైటీ డైరెక్టర్ల ఎన్నిక

దమ్మపేట రూరల్, జనవరి 3: దమ్మపేట సొసైటీ డైరెక్టర్లలో ఇద్దరు ఇటీవల మృతి చెందారు. వారి స్థానంలో కొత్త డైరెక్టర్లుగా నాయుడు నాగమణి(దమ్మపేట), కొమ్ము తిరుపతయ్య(మల్కారం)ను బుధవారం సొసైటీ కార్యాలయంలో రావు జోగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, AISHA BANO CHANGED MY NAME AS MOHAMMED AISHA BANO W/O MOHAMMED GAFFAR R/O. H NO 39-1-76, Q.NO. BF-148, IM COLONY, KTPS, PALONCHA - 507115, BK DIST. KMM

★I, NALLAMOTHU HARITA CHANGED MY NAME AS NALLAMOTHU HARITHA, W/o. NALLAMOTHU VENKATA ABBAIAH, R/o. H.NO. 3-2-170, VIDYANAGAR COLONY, CHUNCHUPALLI, KOTHAGUDEM. 507101. BK. DIST. KMM

FLAT FOR SALE

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9640400073/9160900024.

NT-319403-All

పాస్‌పోర్ట్ పోయినది

దావ బసవయ్య, S/o.ముత్యాలు, వయస్సు : 54సం॥లు, ఇ.నెం. 4-2-7, రోడ్ నెం.10, శ్రీనగర్ కాలనీ, ఖమ్మం నగరం, ఖమ్మం జిల్లా అను నేను పాత ఇంటి నుండి కొత్త ఇల్లు బైపాస్ రోడ్, లోటస్ అపార్ట్‌మెంట్ కి షిఫ్ట్ అవుతుండగా హర్షమధ్యలో నా యొక్క పాస్‌పోర్టు పడిపోయినది. (పాస్‌పోర్ట్ నెం. N2458010) దొరికినవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

Cell : 8639650377

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

పథకాల పరేషాన్

- అటు గ్యాస్ కేవైసీ.. ఇటు ఆధార్ అప్‌డేట్..
- ఒక వైపు ఉచిత ప్రయాణం.. మరో వైపు గ్రామసభల సమయం
- కార్డుల్లో చేర్పులు మార్పుల కోసం జనమంతా గందరగోళం

చుంచుపల్లిలో గ్యాస్‌బుక్ కేవైసీ కోసం బారులు తీరిన జనం

భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 3 (నమస్తే తెలంగాణ): సర్కారు తెచ్చిన హడావిడి పథకాలు జనాన్ని పరేషాన్ చేస్తున్నాయి. ఆరు గ్యారెంటీల కోసం ప్రభుత్వం పెట్టిన నిబంధనలు దరఖాస్తుదారులను గందరగోళానికి గురి చేస్తున్నాయి. గ్యాస్ సిలిండర్‌ను రూ.500కే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడంతో మహిళలందరూ ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. దాని అమలు ప్రారంభం కానప్పటికీ దానికి కేవైసీ పూర్తయి ఉండాలన్న నిబంధనలు ప్రచారంలో ఉండడంతో జనమంతా గ్యాస్ సంస్థల కార్యాలయాల వద్దకు పరుగులు పెడుతున్నారు. అయితే గ్యాస్ ఏజెన్సీల సిబ్బందే వినియోగదారుల వద్దకు వచ్చి కేవైసీ తీసుకుంటారని నిర్వాహకులు, డీలర్లు ఇటీవల చెప్పినప్పటికీ క్షేత్రస్థాయిలో అది జరగడం లేదు. అయితే, మరోవైపు పల్లెలో గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ మొదలుకావడం, దరఖాస్తు ఫారంలో గ్యాస్ వివరాలు నింపాల్సి ఉండడం వంటి కారణాలతో ప్రజలు అప్పటికప్పుడే తమ గ్యాస్ కేవైసీని పూర్తి చేయించుకునేందుకు గ్యాస్ సంస్థల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు.

ఆధార్ ఆగమాగం..

ఇంకోవైపు ఆధార్ కార్డు అప్‌డేట్ కోసం కూడా ప్రజలు పరుగులు పెడుతున్నారు. అయితే, 2011లో ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు కేంద్రం ప్రభుత్వం అందరికీ కార్డులు జారీ చేసిన సమయంలో అందులో రాష్ట్రం పేరు 'ఆంధ్రప్రదేశ్' అని ముద్రితమై ఉంది. అయితే 2014లో తెలంగాణ ఏర్పడిన తరువాత ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోని వాళ్లందరికీ వాళ్ల ఆధార్ కార్డుల్లో ఇప్పటికీ 'ఆంధ్రప్రదేశ్' అనే ఉంది. కానీ ప్రభుత్వ పథకాలకు ఇది అడ్డంకి కాదని అధికారులు చెబుతూనే ఉన్నారు. కానీ ఆధార్ కార్డు చిరునామాలో 'ఆంధ్రప్రదేశ్' స్థానంలో 'తెలంగాణ' అని ఉండాలంటూ ఎక్కడో ఒకచోట జరిగిన తప్పుడు ప్రచారం, కొంతమంది ప్రజల్లో ఉన్న అవగాహన లేమి కారణంగా అపోహలు వ్యాప్తి చెందాయి. దీని కారణంగా తమ ఆధార్ కార్డులను అప్‌డేట్ చేసుకొని 'తెలంగాణ' పేరును నవీకరించుకునేందుకు ప్రజలు ఆధార్ నమోదు కేంద్రాలకు క్యూ కడుతున్నారు. దీనికితోడు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమల్లోకి తెచ్చిన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకం కూడా మరింత హైరానా తెచ్చిపెట్టింది. 'తెలంగాణ' అని ఉంటేనే ఉచిత ప్రయాణం వీలవుతుందంటూ అపోహలు ప్రచారం అవుతుండడంతో మహిళలందరూ ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ సెంటర్ల వద్ద బారులు తీరుతున్నారు.

ఉదయం నుంచి క్యూలోనే ఉన్నా..

గ్యాస్ సిబ్బంది కస్టమర్ల ఇంటికే వచ్చి కేవైసీ చేస్తారని డీలర్లు ఇటీవలే చెప్పారు. కానీ మా గ్రామానికి కూడా ఎవరూ రాలేదు. కానీ గ్యాస్ కేవైసీ తప్పనిసరిగా చేయాలని మా ఊరిలో అందరూ అంటున్నారు. అందుకే కాలనీ వాళ్లతో కలిసి ఉదయమే గ్యాస్ డీలర్ వద్దకు వచ్చాను. అప్పటికే జనం బాగా ఉన్నారు. నా కేవైసీ ఎప్పుడు పూర్తవుందు ఏమో అని ఆందోళనగా ఉంది. పైగా మా ఊళ్లో అప్పుడే గ్రామసభ మొదలైంది. ఇక్కడి త్వరగా పూర్తయితేనే గ్రామసభకు వెళ్లాలి.

– ఉమాదేవి, గ్యాస్ వినియోగదారు, చుంచుపల్లి

తప్పులు దిద్దుకుందాం.. సత్తా చాటుదాం

మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా

అశ్వారావుపేట రూరల్, జనవరి 3: ''చేసిన తప్పులను సరిదిద్దుకుందాం. అందరం కలిసికట్టుగా ముందుకెళ్దాం. వచ్చే పార్లమెంట్, స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం'' అని, బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక సత్యసాయి కల్యాణ మండపంలో పార్టీ మండల స్థాయి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 9న హైదరాబాద్‌లో జరిగే పార్టీ మఖ్య నాయకుల సమావేశానికి మండలం నుంచి పదిమంది వెళ్తారని చెప్పారు. తాను ఓడినప్పటికీ, నిత్యం ప్రజల్లోనే ఉంటానని అన్నారు. త్వరలోనే అన్ని మండలాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ త్వరలోనే ప్రజల ముందుకు వస్తారని చెప్పారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు జల్లిపల్లి శ్రీరామ్మూర్తి, ఉపాధ్యాయుల సూర్యప్రకాశరావు, సున్నం నాగమణి, సోయం వీరభద్రం, వగ్గెల పూజ. మందపాటి రాజామోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

అశ్వారావుపేట, జనవరి 3: దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ప్లాంట్‌ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం ప్రారంభించారు. స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన' గ్రామసభలు

అశ్వారావుపేట రూరల్, జనవరి 3: మండలంలోని ఆసుపాక, గుమ్మడవల్లి, కన్నాయిగూడెంలో బుధవారం గ్రామ సభలు జరిగాయి. తహసీల్దార్ కృష్ణప్రసాద్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో సీతారామరాజు, ఏవో నవీన్, ఐబీ ఏఈ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ములకలపల్లి మండలంలోని ములకలపల్లి, జగన్నాథపురం గ్రామసభల్లో తహసీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ.. నిరంతర ప్రక్రియ..

అశ్వారావుపేట టౌన్, జనవరి 3: అర్హతగల ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. మండలంలోని అశ్వారావుపేట, పేరాయగూడెం గ్రామ సభలను బుధవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని అన్నారు. సర్పంచులు అట్టం రమ్య, నార్లపాటి సుమతి, తహసీల్దార్ కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ని దరఖాస్తులు ఇచ్చినా స్వీకరిస్తాం..

చండ్రుగొండ, జనవరి 3: ప్రజాపాలన గ్రామసభల్లో ప్రజలు ఎన్ని దరఖాస్తులు ఇచ్చినా స్వీకరిస్తామని మండల ప్రత్యేకాధికారి సంజీవరావు స్పష్టం చేశారు. మండలంలోని అయ్యన్నపాలెం రైతు వేదికలో బుధవారం గ్రామసభలో దరఖాస్తులను స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. దరఖాస్తుల పత్రాలకు కొరత లేదన్నారు. ఎంపీడీవో రేవతి తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను కొనొద్దు.. ఉచితంగా అందుకోండి..

ఇల్లెందు, జనవరి 3: దళారులను నమ్మి దరఖాస్తులను కొనవద్దని, వాటిని అధికారులే ఉచితంగా ఇస్తారని మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని 10, 11, 12 వార్డుల్లో బుధవారం ప్రజాపాలన సభలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రకటించిన గ్యారంటీ పథకాలు అర్హులందరికీ అందుతాయన్నారు. కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

పర్ణశాల పంచాయతీలో..

పర్ణశాల, జనవరి 3 : పర్ణశాల పంచాయతీలో ప్రజాపాలన గ్రామసభ దరఖాస్తులను సర్పంచ్ ఇంటింటికీ తిరిగి అందించారు. దరఖాస్తు నింపే విధానాన్ని వివరించారు. ఆమెతోపాటు ఉప సర్పంచ్, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

కొత్తగూడెం నియోజకవర్గంలో..

పాల్వంచ రూరల్/ కొత్తగూడెం టౌన్/ చుంచుపల్లి/ కొత్తగూడెం అర్బన్, జనవరి 3: 'ప్రజాపాలన' కార్యక్రమంలో భాగంగా అభయహస్తం ఆరు గ్యారెంటీల కోసం గ్రామసభల్లో దరఖాస్తులు అందిస్తున్న ప్రజలు తమ దరఖాస్తు ఫారాలను సంపూర్ణంగా నింపాలని జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, అదనపు కలెక్టర్ మధుసూదన్‌రాజు, జడ్పీ సీఈవో విద్యాలత సూచించారు. కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా బుధవారమూ కొనసాగిన గ్రామసభలను వారు వేర్వేరుగా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాపాలన గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కరకగూడెం మండలంలో..

కరకగూడెం, జనవరి 3 : మండలంలోని సమత్‌భట్టుపల్లి, కొత్తగూడెం పంచాయతీలో బుధవారం ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు రసీదులను అందజేశారు. సమత్‌భట్టుపల్లిలో సర్పంచ్ పోలెబోయిన శ్రీవాణి మాట్లాడుతూ అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

చర్ల మండలంలో..

చర్ల, జనవరి 3 : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారెంటీల పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రవీంద్రప్రసాద్ అన్నారు. బుధవారం గొమ్ముగూడెం గ్రామసభలో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

నేటి నుంచి రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలు

కిన్నెరసానిలో ఐటీడీఏ ఆధ్వర్యంలో నిర్వహణ

పాల్వంచ రూరల్, జనవరి 3 : కిన్నెరసాని మోడల్ క్రీడా పాఠశాలలో ఈ నెల 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజులపాటు జరిగే క్రీడలను సమర్థంగా నిర్వహించాలని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మణెమ్మ అన్నారు. కిన్నెరసాని క్రీడా పాఠశాలలో గురువారం నుంచి ప్రారంభమయ్యే క్రీడా ఏర్పాట్లను బుధవారం పర్యవేక్షించిన ఆమె క్రీడాధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడల నిర్వహణకు 24 కమిటీలు వేశామని, 1,500 మంది క్రీడాకారులు పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో ఏసీఎంవో రమణయ్య, ఏటీడీవోలు చంద్రమోహన్, నర్సింహారావు, జహీరుద్దీన్, రుపాదేవి, స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాల్‌రావు, హెచ్ఎంలు పాల్గొన్నారు.

దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

ఆళ్లపల్లి/ గుండాల, జనవరి 3 : అర్హులైన నిరుపేదలందరికీ 100 రోజుల్లో సంక్షేమ పథకాలు అందజేస్తామని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆళ్ళపల్లి, మర్కోడు గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ఆరు గ్యారెంటీ పథకాలను 100 రోజుల్లో కచ్చితంగా అమలుచేసేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిరుపేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఒక్క దరఖాస్తులోనే 6 పథకాలకు సంబంధించిన వివరాలు పొందుపర్చాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండ్రు మంజుభార్గవి, తహసీల్దార్ వీరభద్రం, ఎంపీడీవో రామారావు పాల్గొన్నారు. గుండాల మండల పరిధిలోని సాయనపల్లి, దామరతోగు గ్రామసభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా రశీదు ఇవ్వాలని అధికారులకు సూచించారు. సాయనపల్లిలో ఇటీవల వరద ఉధృతికి ఆరు ఇండ్లు కొట్టుకుపోయిన బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని హామీఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ రంగా, ఎంపీడీవో సత్యనారాయణ, ఎంపీటీసీ కృష్ణారావు, సర్పంచ్ రాంబాబు, ఏడీఏ తాతారావు, పంచాయతీ కార్యదర్శి నరేశ్ పాల్గొన్నారు.

కోదండ రామాలయానికి భూమిపూజ

పూజల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు

టేకులపల్లి, జనవరి 3: మండలంలోని కోయగూడెం గ్రామంలో కోదండ రామాలయానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య–లక్ష్మి దంపతులు బుధవారం భూమిపూజ చేశారు. పూజలు, అభిషేకాలు, హోమం తదిరాలను అర్చకులు వెల్లటూరి ప్రసాదాచారి నిర్వహించారు. అన్నదానాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. సర్పంచ్ కోరం ఉమసురేందర్, అన్నపురెడ్డిపల్లి శివాలయం ధర్మకర్త మారగాని శ్రీనివాసరావు, సద్గురు ఫౌండేషన్ డాక్టర్ గాజర్ల వీరభద్రం గురువు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప భక్తుడి దుర్మరణం

టేకులపల్లి, జనవరి 3: రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప భక్తుడు మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని తొమ్మిదోమైలు తండా గ్రామ రైతు తేజావత్ సేవా(37), నలభై రోజులపాటు అయ్యప్ప మాల ధరించాడు. దీక్ష ముగిసిన మరుసటి రోజైన బుధవారం తన బంధువులకు ప్రసాదం ఇచ్చేందుకు ఇంటి నుంచి ఇల్లెందు వైపు బైక్‌పై బయల్దేరాడు. గ్రామంలోని ప్రధాన రహదారి పైకి చేరుకోగానే, వెనుక నుంచి వేగంగా వచ్చిన బూడిద లారీ ఢీకొంది. తీవ్ర గాయాలతో సేవా అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

జాతీయ పురస్కారానికి కవి ప్రభాకరాచార్యులు

అశ్వారావుపేట టౌన్, జనవరి 3: అశ్వారావుపేటకు చెందిన కవి సిద్దాంతపు ప్రభాకరాచార్యులును జాతీయ పురస్కారం వరించింది. ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం, కేంద్ర సాహిత్య అకాడమీ సంయుక్తంగా ఏపీలోని రాజమహేంద్రవరంలో ఈ నెల 6న పడాల రామారావు శత జయంత్యుత్సవం నిర్వహించనున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుడు, శతాధిక గ్రంథకర్త పడాల రామారావు స్మారక పురస్కారాన్ని ఈ వేదికపై సిద్దాంతపు ప్రభాకరాచార్యులు అందుకుంటారు. ఆయనకు నిర్వాహకుల నుంచి సమాచారం, ఆహ్వానం అందాయి.

కొత్త ఓటర్ల నమోదుకు సహకరించండి

రాజకీయ నాయకులకు సూచనలిస్తున్న ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ రాంబాబు

అశ్వారావుపేట, జనవరి 3: రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ల తుది జాబితా రూపకల్పనకు, కొత్త ఓటర్ల నమోదుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ పి.రాంబాబు కోరారు. ఆయన బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నాయకులతో సమావేశమయ్యారు. జనవరి 1, 2024 నాటికి 18 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఫిబ్రవరి 8న ఓటర్ల తుది జాబితాను ఎన్నికల సంఘం ప్రకటిస్తుందని చెప్పారు. ఈలోగా ఓట్ల నమోదు, చేర్పులు–మార్పులు చేసుకోవాలన్నారు.

ఎంఈవోలు యూడైస్‌ను తనిఖీ చేయాలి

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జనవరి 3: మండల విద్యాధికారులు తమ మండలాల్లోని 25 శాతం పాఠశాలల్లో యూడైస్ ప్లస్ కార్యక్రమాన్ని తనిఖీ చేయాలని డీఈవో వెంకటేశ్వరచారి సూచించారు. యూడైస్ ప్లస్ వెరిఫికేషన్, డ్రాప్ బాక్స్, బడి బయట పిల్లల సర్వే, దివ్యాంగ విద్యార్థుల సర్వే మొదలైన అంశాలపై ఎంఈవోలు, మండల ఆపరేటర్లు, కాంప్లెక్స్ రీసోర్స్ పర్సన్లతో బుధవారం నిర్వహించిన జూమ్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎస్ఈ–ఎఫ్ఆర్ఎస్‌లో ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్‌ను అందరూ తప్పనిసరిగా నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బడి బయటి పిల్లల సర్వేలో భాగంగా డ్రాప్ బాక్స్‌లో ఉన్న విద్యార్థుల వివరాలు సేకరించి ప్రబంధ్ పోర్టల్‌లో నమోదు చేయాలని అన్నారు.

సొసైటీలో విక్రయానికి సిద్ధంగా పచ్చ పెసర్లు

చుంచుపల్లి, జనవరి 3: కొత్తగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ (పీఏసీఎస్) కార్యాలయంలో ఎంజీజీ –351 రకం పచ్చ పెసర్లు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయిని సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాలుగు కేజీల బరువుగల ఈ పెసర్ల బ్యాగు ధర రూ.432 ఉందని అన్నారు. అయితే ఈ పెసర్లు కావాల్సిన రైతులు తమ ఆధార్, పట్టాదారు పాస్ బుక్‌ల జిరాక్స్ కాపీలు సమర్పించి వీటిని పొందాలని సూచించారు.

రామయ్య సేవలో ఏఎస్పీ పరితోశ్ పంకజ్

రామయ్య సన్నిధిలో ఏఎస్పీ పరితోశ్ పంకజ్

భద్రాచలం, జనవరి 3 : భద్రాద్రి రామయ్యను భద్రాచలం ఏఎస్పీ పరితోశ్ పంకజ్ బుధవారం దర్శించుకున్నారు. ఆయన వెంట భద్రాచలం పట్టణ ఎస్సై మధుప్రసాద్, ఏఈవో శ్రావణ్‌కుమార్, అనిల్‌కుమార్, ఆలయ అధికారి లింగాల సాయిబాబా పాల్గొన్నారు.

అన్నదాన పథకానికి వితరణ..

భద్రాచలం, జనవరి 3: భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగే ఉచిత అన్నదాన పథకానికి రూ.1,40,000 చెన్నైకు చెందిన చలసాని కృష్ణచైతన్య దంపతులు అందజేశారు. బుధవారం రామయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం దేవస్థానం ఏఈవో శ్రావణ్‌కుమార్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రెడ్డికి చెక్కును అందజేసి రశీదును స్వీకరించారు.

ఘనంగా రామయ్య కల్యాణం..

భద్రాచలం, జనవరి 3 : భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవస్థానంలో బుధవారం సీతారాముల నిత్య కల్యాణం ఘనంగా జరిగింది. అర్చకులు తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామి వారికి సుప్రభాత సేవ జరిపి, ఆరాధన పూజలు నిర్వహించారు.

ఆరోగ్య కేంద్రాల పరిశీలన

కొత్తగూడెం టౌన్, జనవరి 3: సుజాతనగర్ మండలంలోని ఆరోగ్య ఉప కేంద్రాలను ఎన్‌క్వాస్ బృంద సభ్యులు పరిశీలించారు. పాత అంజనాపురం, కొత్త అంజనాపురం గ్రామాల్లో ఉన్న హెల్త్ వెల్‌నెస్ సెంటర్లలో నేషనల్ క్వాలిటీ ఎస్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) బృంద సభ్యులు మంగళ, బుధవారాల్లో తనిఖీ చేశారు. బృంద సభ్యులు డాక్టర్ ఏఎం ఆమ్‌జీ, ఎస్.వసంత్, డాక్టర్ సంతోశ్‌కుమార్ ఆయా విభాగాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుత